విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 17 జూలై 2025. 4 పేజీలు

డ్రైను కాలువలపై శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దు

కమిషనర్ వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువలలో పూడికతీత పనులు చేపట్టేందుకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను క్రమం తప్పకుండా

2లో

స్మార్ట్ మీటర్లు వద్దు-పాత మీటర్లేనే కొనసాగించాలి

అఖిలపక్ష నాయకుల డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లే కొనసాగించాలి అని డిమాండ్ చేస్తూ వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు బుధవారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో జరిగిన హెూమపక్ష పార్టీల నాయకులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వద్దని స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అధికారులు వచ్చిన ఆ మీటర్లను పగల కొట్టాలని వామపక్ష పార్టీ నాయకులందరూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించిన విధానాల్ని చంద్రబాబునాయుడు ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని జగన్మోహన్ రెడ్డి ఆదాని నుంచి ముడుపులు తీసుకుని రాష్ట్ర ప్రజల పైన అధికంగా భారం వేసాడని ఆరోజు అధికారంలోకి రాకముందు మాట్లాడిన చంద్రబాబు నాయుడు నేడు అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన ఈనాటికి కూడా ఆ విషయాన్ని ఆ ఒప్పందాన్ని రద్దు చేయకపోవడం చాలా బాధాకరమని దీనిపైన వామపక్ష పార్టీలన్నీ ఒక తాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన సిద్ధమవుతున్నామని హెచ్చరించారు ప్రభుత్వము వెంటనే వీటిని తొలగించకపోతే మరో విద్యుత్ ఉద్యమం రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేసేందుకు వెనుకాడ మని నాడు బషీర్బాగ్లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చంద్రబాబునాయుడు వెంటనే ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ మరొక చారి చారిత్రాత్మక విద్యుత్ పోరాటాన్ని సాగించేందుకు వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం బలవంతంగా ప్రజలపై రుద్దుతున్న ఈ భారాన్ని ముక్త గడ్డంతో తిప్పి కొట్టడం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే దిగివచ్చి స్మార్ట్ మీటర్ల బిగింపును అప్పుచేసి అదే విధంగా నాటు జగన్మోహన్ రెడ్డి ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దిగిరానిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యుత్ సంస్కరణలకై ఉద్యమాన్ని చేపట్టిన జరుగుతుందని దీని ప్రభావం వల్ల జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఉండవలసిన వస్తుందని పలువురు వక్తలు హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య సిపిఐ నగర కార్యదర్శి అరిగేలా సాయి,సహాయ కార్యదర్శి సిరాజ్, సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, వీ రామరాజు, రూరల్ మండలం సిపిఐ నాయకులు చల్లా నరసయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాన్వాస్ గంగపట్నం రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, ఏఐటియుసి నాయకులు కె ఆంజనేయులు శంకర్ కిషోర్ జిల్లా కార్యదర్శి మున్నా సిపిఎం జిల్లానాయకులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, ఎస్ యు సి ఐ నాయకులు బసవరాజు, ప్రజా సంఘాల నాయకులు యువజన సంఘ నాయకులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నార. నెల్లూరు నగరంలో అదేవిధంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని మండల స్థాయిలలో కూడా సమావేశాలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నటువంటి ఈ విద్యుత్ దోపిడీని వివరిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు సమాయత్తం కావాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

మెట్టప్రాంత యువత కోసం మెగా జాబ్ మేళా: మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుమారు 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపకులు చేశారు.తొలుత మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొర్రపాటి ప్రియా దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని , మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలని సూచించారు. అనంతరం మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతులనిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మర్రిపాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యవసాయఉత్పత్తులసేకరణ, కోల్డ్ స్టోరేజీభవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇప్పటికే సుమారు 30 జాతీయ స్థాయి కంపెనీలు జాబ్ మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. మరో 20 కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్సైట్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు.జాబ్ మేళాలో అభ్యర్థుల అర్హతల మేరకు తక్షణమే సుమారు 1400 వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళా రిజిస్ట్రేషన్లకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను మంత్రి ఆవిష్కరించారు.

6 కోర్సులతో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల : ఆనం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలువేగవంతమైనట్లు మంత్రి తెలిపారు.ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల భవనాల ఏర్పాటుకు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఆర్డిఓ ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆరు కోర్సుల్లో ఒక్కొక్క కోర్స్ కు 60 మంది చొప్పున మొత్తం 300 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు మంజూరైనట్లు చెప్పారు. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్, ఈసీఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ మరియు డేటా సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మొదలైన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. నెల్లూరులోని విఆర్ఐపీఎస్ లో తాత్కాలికంగా తరగతులు మొదలు పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. యువతీ యువకులకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అన్ని అనుమతులు పూర్తయితే ఈ ఏడాది నుంచి ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రి చెప్పారు.

సోమశిల జలాలతో మర్రిపాడును సస్యశ్యామలం చేసేందుకు భగీరథ యత్నం

సోమశిల జలాలను మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి తీసుకొచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం నింపడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆనం చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తాను మంత్రిగా పనిచేస్తున్నప్పుడు 1800 కోట్లతో సోమశిల నీటిని మర్రిపాడు తీసుకొచ్చేందుకు కృషి చేశామని, అనంతరం వచ్చిన పాలకులు ఈ పనులను విస్మరించినట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను మొదట పూర్తి చేసి సోమశిల జలాశయం నుంచి ఐదు టీఎంసీల నీటిని మర్రిపాడుకు అందించేందుకు

2

రాష్ట్ర మహిళా లోకాన్ని జగన్ రెడ్డి కించపరచడం దారుణం

- తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు

విశాలాంధ్ర-కావలి: మహిళా లోకాన్ని అసభ్య పదజాలంతో అవమానించిన కోవూరు వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా వైసీపీ అధినేత జగన్ రెడ్డి వెనకేసుకు రావడం రాష్ట్ర మహిళా లోకాన్ని కించపరచడమేనని, ఇది చాలా దారుణమని టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తెలిపారు. బుధవారం కావలి టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ చెల్లి వరుసయ్యే ఒక మహిళ వ్యక్తిత్వ హననం చేసేలా సభ్య సమాజం తలదించుకునేలా చేసిన వ్యాఖ్యలపై ఈరోజు వరకు ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణలు చెప్పలేదని, దీనిని జగన్మోహన్ రెడ్డి ఖండించలేదని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తూ, వ్యక్తిగత విమర్శలు చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని, వైసీపీ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇదే నీచ రాజకీయం కొనసాగిస్తోందన్నారు. వెంటనే మహిళా నేతకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరివీధి ప్రసాద్, ఖమర్ బాబు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, మహిళలు, పాల్గొన్నారు..

సుధమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం మద్దూరుపాడుకు చెందిన రావినూతల సుధమ్మ ఉత్తర క్రియల కార్యక్రమం బుధవారం మద్దూరు పాడులోని నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండా వెంకట్రావు, జీవ, గంగిరెడ్డి, విక్రమ్ రెడ్డి, జనసేన నాయకులు సిద్దు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సంస్కృతి స్కూల్‌లో - విద్యా మండలి ఎన్నికలు

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు పట్టణంలోని శ్రీ సంస్కృతి స్కూల్ లో విద్యా మండలి కోసం పాఠశాల ఎన్నికలను నిర్వహించడం జరిగింది. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ఇతర కీలక పదవులకు జరిగిన మా విద్యార్థి మండలి ఎన్నికలు విజయవంతంగా పూర్తయినట్లు ప్రకటించడానికి ఈ సంవత్సరం మా ఎన్నికల ప్రక్రియ, సాంప్రదాయ పద్ధతులు విద్యార్థుల బాగస్వామ్యం తో ఈ విద్యామండలి ఎన్నికలకు అధ్యాపక సభ్యుల అప్రమత్తమైన పర్యవేక్షణలో ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగాయి. ప్రతి విద్యార్థికి వారు ఇష్టపడే నాయకులకు ఓటు వేసే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కొంకా చంద్రశేఖర్ మీ ఓటు, మీ గొంతు, మన భవిష్యత్తు అనే నినాదంతో ఈ ఎన్నికలు కేవలం నాయకులను ఎన్నుకోవడమే కాదు - ఇది బాధ్యత, క్రమశిక్షణ మరియు ఐక్యతకు ఒక వేడుకని నిజాయితీ మరియు గర్వంతో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి , అకడమిక్ కో ఆర్డినేటర్ శకుంతల సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- కందుకూరు : మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఈరోజు కందుకూరు మండలం ప్రశాంతి నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పలకలు,వాటర్ బాటిల్స్,నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్ఇఓ 1 అజయ్ బాబు, ఎమ్ఈఓ 2 సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పలకలు,వాటర్ బాటిళ్లు,విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మరియు తదితరులు విద్యార్థులనుదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు పి.గౌతమ్ శివతేజ ,రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, కోట కిషోర్,పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ద్వారకా రాణి, కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు తన్నీరు బాలాజీ, తొట్టెంపూడి శ్రీనివాసులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్ కు నో ఛాన్స్: సోమిరెడ్డి

విశాలాంధ్ర:- మనుబోలు: రాష్ట్రంలో ఒకసారి జగన్ కు ఒక ఛాన్స్ ఇచ్చారని ఇక నో ఛాన్స్ అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. మనుబోలు మండలం మడమనూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కు టిడిపి నాయకులు నూనె లక్ష్మయ్య, సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బాణాసంచా మేళ తాళాలులతో గ్రామం దద్దరిల్లింది అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి ఇంటింటా కరపత్రాలు అందజేసి సంక్షేమ పథకాలు పింఛన్లు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకెళ్లారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలన దుర్మార్గపు పాలన అని విమర్శించారు. ఆయన ప్రభుత్వంలో ఎంతోమందిని అరెస్టు చేశారని గుర్తు చేశారు. జగన్ మాటలు సిగ్గుచేటని విమర్శించారు. ఒక ఛాన్స్ రాష్ట్ర ప్రజలు ఇచ్చారని ఇక నో ఛాన్స్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పెన్షన్ పథకం ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో కక్ష సాధింపు అరాచకం లేదని అన్నారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యం అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నెరవేరే చేశారని విమర్శించారు. ఒక్క మడమనూరు గ్రామంలో తొమ్మిది కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సైట్ డ్రైన్లు నిర్మాణం అధ్వానంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పి రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు భాస్కర్ రెడ్డి కిష్టమనాయుడు, సుధాకర్ రెడ్డి, మధు నాయుడు, మాసూం భాయ్ కోదండరామిరెడ్డి అమీర్ భాషా, విజయ్ భాస్కర్ రెడ్డి, హనుమంత నాయుడు, సర్వేపల్లి శివకుమార్, ఏకుల సురేష్, అధికారులు: తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో జలజాక్షి, మండల ఏ ఈలు, విద్యుత్ అనిల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, పంచాయతీరాజ్ ఏఈ విజయభాస్కర్, పిఓపిఆర్డి నారాయణ, సిఐ శివరామకృష్ణారెడ్డి, ఏఎస్ఐ తిరుపాలు, మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ కిష్టయ్య, హోంగార్డ్ శ్రీకాంత్, బాలాజీ, పోలీస్ సిబ్బంది, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దు

(మొదటి పేజి తరువాయి) సచివాలయ శానిటేషన్ విభాగం కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం స్థానిక చేపల మార్కెట్ ప్రాంగణాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్రయవిక్రయాలలో నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చేపల మార్కెట్ ప్రాంగణం ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా: మంత్రి ఆనం

(మొదటి పేజి తరువాయి) పనులు మొదలు పెడుతున్నట్లు చెప్పారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసి మర్రిపాడు మండలంలో ఒక లక్ష కుటుంబాలకు తాగునీరు, 80వేల ఎకరాలకు సాగునీరు అందించి మర్రిపాడు మండలాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా తామంతా పనిచేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంగా గత ఏడాది కాలంగా తమ ప్రభుత్వం సుపరిపాలన అందించిందని, ప్రతి ఇంటికి వెళ్లి తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, తమ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లను పెంచి అందిస్తున్నామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని చెప్పారు. రికార్డు స్థాయిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు ఇచ్చామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా రైతులు అందిస్తామని మంత్రి చెప్పారు. ఇదే స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి సంక్షేమాన్ని మహా ఉద్యమంలా కొనసాగిస్తామని చెప్పారు. మంత్రి పర్యటనలో ఆర్డీవో పావని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, సీడాప్ అధికారి హైమావతి, తాసిల్దార్ అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కావూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర:- మనుబోలు: మండలంలోని వడ్లపూడి పంచాయతీ గొట్లపాలెం గ్రామంలో కావూరి శ్రీనివాసరావు జన్మదిన బుధవారం ధూమ్ ధామ్ గా నిర్వహించారు. వీరంపల్లి పొదలకూరు రోడ్డులో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న గార్డెన్లో ఓజిలి వెంకటేశ్వర్లు (చినబయ్య) ఆధ్వర్యంలో బర్త్డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 32 మంది యువకులు రక్త దానం చేశారు. కావూరి శ్రీనివాసరావు మనసున్న మనిషని ఈ ప్రాంతంలో ఆయన అనతి కాలంలోనే మంచి పేరు గడించారని చిన్నబయ్య చెప్పారు. చుట్టుపక్కల గ్రామాలలో అనేక గుడులకు బడులకు విరాళాలు ఇచ్చి దానం గుణం చాటుకున్నాడని చెప్పారు. అనతి కాలంలోనే ఈ ప్రాంతంలో శ్రీనివాసరావుసార్ కు మంచి పేరు వచ్చిందని కితాబు నిచ్చారు. అలాంటి మహోన్నత వ్యక్తి కోసం 32 మంది రక్తం దానం చేశారంటే ఆయన గొప్పతనాన్ని అర్థం చేసుకోవాలని చెప్పారు. ఎంతో ఉన్నా సామాన్య మానవుడి లాగా అందరితో కలగోలుపుగా మాట్లాడుతూ అందరికీ దగ్గర అయ్యాడని వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్యంగా మనసున్న మారాజుని కితాబ్ని ఇచ్చారు. ఎవరికి కష్టం వచ్చినా ఆపద్బాంధవుడు ఆదుకుంటాడని చెప్పారు. అందుకనే కావూరి శ్రీనివాసరావు సార్ కు రక్తదానం చేయడానికి ఎంతోమంది యువకులు సంతోషంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం గొప్ప పరిణామమని వెంకటేశ్వర్లు తెలిపారు. ఒక వ్యక్తి కోసం ఇంత మంది రక్తదానం చేయడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడ ప్రజల ఆదరణ పొందాడని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బర్త్డేని జరుపుకోవడం ఈ ప్రాంతంలో పండుగ వాతావరణం కనిపించిందని వెంకటేశ్వర్లు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చినబయ్య ధన్యవాదాలు చెప్పారు. కావూరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఈగ సురేష్,శేఖర్ ఓజిలి సుధాకర్. ఐ. హరి.అజయ్ కుమార్ ధన్యవాదాలు చెప్పారు. అనంతరం ఇక్కడ అన్నదానం నిర్వహించారు. కోలాహలంగా కావూరి శ్రీనివాసరావు జన్మదినం జరుపుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ నెల్లూరు డాక్టర్ వరప్రసాద్. మధుసూదన్ రావు. స్టాఫ్ నర్స్ మంజుల రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

కార్యకర్తలతో నేదురుమల్లి సమావేశం

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని వైఎస్ఆర్ సిపి నాయకులతో హ,కార్యకర్తలతో గురువారం వెంకటగిరి నియోజక వర్గ సమన్వ యకర్త నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరుగుతుం దని రాపూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బొడ్డు మధుసూదన రెడ్డి తెలియ జెసారు.గురువారం ఉదయం 10 గంటలకు రాపూరు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు,పాపకన్ను అభిమా నులతో వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త శ్రీ నేదురుమల్లి రామకుమా ర్ రెడ్డి గారు,రాపూరు మండలంలో ని సంక్రాంతిపల్లి సమీపంలో ఉన్న పాపకన్ను మధుసూదన్ రెడ్డి గార్డె న్స్‌లో సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి మండలంలోని వైఎ స్సార్ సీపీ నాయకులు, కార్యకర్త లు, పాపకన్ను అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలిని రాపూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బొడ్డు మధు సూదన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

మునిసిపల్ కార్మికుల ధర్నా : సిఐటియు

విశాలాంధ్ర-కావలి: మున్సిపల్ కార్మికు లు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేక దఫాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ కార్మికులు, ఇంజనీ రింగ్ కార్మికులు ఈరోజు మున్సిపల్ కార్యాల యం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ శ్రావణ కుమార్ కి అర్జీలు ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు వై. కృష్ణ మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకి అప్పగించే ఆలోచన మానుకోవాలని మునిసిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య జి. మధుసూదన్ రావు యూనియన్ నాయకులు తురకా శినయ్య, బి మహేష్, ఒంగోలు రమేష్, జలదంకి సీన య్య ఇంజనీరింగ్ కార్మికులు ఏపూరి ఏసుదాసు, దావులూరి శ్రీనివాసులు, శెట్టిపల్లి ప్రభాకర్, పుల్లయ్య తో పాటు మున్సిపల్ కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని జట్ల కొండూరు చెర్లోపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు 50% సబ్సిడీ మరియు మట్టి పరీక్ష శాంపిల్స్ గురించి రైతులకు వివరించారు ఇందులో యూరియా వరి పంటలో ఎరువులు యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది. యూరియా మోతాదు మించి వాడటం వల్ల పురుగులు మరియు తెగుళ్ళు ఎక్కువ అవుతుంది రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే భూసారాని సంరక్షించుకొనుటకు ప్రతి రైతు జీలగ, జనుము వేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఎస్ కె షాజియా, రైతులు వెందటి భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంకయ్య గౌడ్ మృతదేహానికి సోమిరెడ్డి నివాళులు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు టిడిపి సీనియర్ నాయకులు రావుల అంకయ్య గౌడ్ అకాలమృతి బాధాకరమని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. మనుబోలు కోదండరాంపురంలోని ఆయన నివాసంలో అంకయ్య గౌడ్ బుధవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రావుల మృతి పార్టీకి పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అన్నా ,తానన్న ఎనలేని ప్రాణమని గుర్తు చేసుకున్నారు. ఆయన కుమారుడు జితేంద్ర మండల కమిటీలో ఉన్నారని తెలిపారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, ముంగర విజయ్ భాస్కర్ రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శివుడు రాజా గౌడ్, వేడిచర్ల వెంకటరమణారెడ్డి, రాయపాటి కిరణ్, శివుడి రాజా, కలికిరమేష్, ధనంజ రెడ్డి, బండి కట్టు రవి, అదేవిధంగా మండల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా నాయకులు, బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొని ఆయనకి నివాళులు అర్పించారు.

జగన్ రెడ్డి కూటమి పరిపాలనపై మాట్లాడే అర్హత లేదు

విశాలాంధ్ర-ముత్తుకూరు: గత ఐదేళ్ల రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా రాక్షస పాలన చేసిన వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి సుపరిపాలనపై మాట్లాడే అర్హత లేదని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి నువ్వు ఎంతసేపు ప్రతిపక్షం ప్రతిపక్షం అని మాట్లాడు తున్నావు నీకు అసలు ప్రతిపక్ష హోదా ఎక్కడుంది. ఈ రాష్ట్రంలో దానికి కూడా పనికిరావనే కదా రాష్ట్ర ప్రజలు 11 సీట్లు పరిమితం చేసింది .నీలాగా కూటమి ప్రభుత్వం పిచ్చి మందు పంచలా మీలాగా పిచ్చి మందు వ్యాపారం చేయడంలా, అక్రమంగా గ్రావెల్ దోచుకోవడంలా, ఇసుక మాఫియా చేయడంలా, భూదందాలు చేయడంలా ,అక్రమ కేసులు పెట్టడంలా,యువతని అంధకారంలోకి నెట్టలా, రైతులు నోరు కొట్టలా ,మూడు రాజధానుల పేరుతో మోసం చేయలా, ప్యాలెస్ లో కూర్చొని పబ్జి గేమ్ ఆడటంలా ,ఎగ్ పఫ్ఫు తిని కోట్ల రూపాయలు అప్పులు చేయడంలా, అసెంబ్లీలో బూతులు మాట్లాడడం లేదు.రాష్ట్ర ప్రజలు ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ఇచ్చిన హామీలన్నీ కూడా ఒక్కొ క్కటి నెరవేరుస్తుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో కూడా భారత దేశంలోనే ఒక ఉన్నతమైన స్థానంలో ఆంధ్ర రాష్ట్రం ఉండబో తుంది. అది ఓర్వలేక నువ్వు పిచ్చి మాటలు మాట్లాడు తున్నావు ఆ పిచ్చి కొద్దిగా తగ్గించుకుంటే నీకు మంచిది అని హితవు పలికారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ పలువురికి గాయాలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని పిడతా పోలూరు పంచాయతీ కట్టకింద వడ్డీ పాలెం లో ఒకే కులానికి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిన సంఘటనలో పలువురు గాయపడ్డారని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎస్సై శ్రీనివాసుల రెడ్డి లు తెలిపారు. బాధితుల కథనం మేరకు పాత గొడవల మనసులో పెట్టుకొని తమపై దాడులు చేశారని దీంతో సుమారు 10 ఇల్లులు, మోటార్ సైకిళ్లు, ఆటోలు ధ్వంస మయ్యాయి అని బాధితులు తెలిపారు. రాము ఇళ్లల్లో ఉండగానే నెల్లూరు రవి వర్గానికి చెందిన పురుషులు మహిళలు రాళ్లతో, కర్రలతో, రాడ్లతో తంపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమను చంపేస్తా మంటూ బెదిరించడం కూడా జరిగిందని వారు తెలిపారు. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైన ఈ దాడులు సుమారు గంటసేపు జరిగినట్టు బాధితులు తెలిపారు. పోలీసులు రావడంతో దాడి చేసిన వారు పరారయ్యారని తెలిపారు. గతంలో వైసిపి పార్టీలో ఉన్నవారు టిడిపిలో చేరడం జరిగింది. ప్రస్తుతం జరిగిన దాడులు అందరూ ఒకే పార్టీ కావడంతో అందులోని రెండు వర్గాల మధ్య జరిగినట్టు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు పది ఇళ్ల అద్దాలు డోర్లు ఇంటి పైన ఉన్న రేకులు గేట్లు , ఆటోలు, మోటార్ సైకిల్ ధ్వంసం అయ్యాయి. గతంలో జరిగిన సంఘటనలు ఇప్పటికే ఈ గ్రామంలో పోలీసులు స్థానిక నాయకులతో చర్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే పనిలో ఉన్నట్టు తెలిసింది.

భేటీ పడావో బేటి బచావోపై అవగాహన

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని ముత్తుకూరు బలిసిపాలెం గిరిజన కాలనీలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్ పిల్లలు చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీబాయి, మహిళ సంరక్షణ కార్యదర్శి రజియా బేగం, ఐ సి పి ఎస్. జ్యోత్స్న, అంగన్వాడి వర్కర్లు డి వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ వివాహాలు వల్ల జరిగే నష్టాలు ఏమిటి వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను కూడా చర్చించినట్లు తెలిపారు. అలాగే బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించడం జరిగిందని లక్ష్మీబాయి తెలిపారు.

వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం: మాలేపాటి

విశాలాంధ్ర- బిట్రగుంట: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రభుత్వ ప్రైవేటు వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ల్యాండ్, సాండ్, మైనింగ్, మద్యం మాఫియాలలో వేలాది కోట్లు వెనక వేసుకుని కేసులకు భయపడి మారువేషాల్లో తిరుగుతు పక్క రాష్ట్రాలలో తలదాచుకుంటున్న ఘనత వైసిపి నాయకులదని, బోగోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం తమ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ చేయలేనన్ని పనులు ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేసినఘనత టిడిపి ప్రభుత్వానిది అన్నారు. ఒక కావలి నియోజకవర్గం బోగోలు మండలంలోనే వేలాది కోట్ల రూపాయల సీసీరోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో పారమట్టి తీయని కాలువలను ఆధునికరించి రెండవ కారుకు సైతం పుష్కలంగా రైతులకు నీరు అందిస్తున్న ఘనత తమ శాసన సభ్యుడు కావ్య కృష్ణారెడ్డిదని అన్నారు. వైసిపి పాలకులు చేసిన అభివృద్ధి జగనన్న కాలనీలను చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. సంవత్సరకాలంలో ఉచిత సిలిండర్లు, పెన్షన్లు, సిసిరోడ్లు, డ్రైన్లు, నిర్మించడంతో పాటు నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ వారితో మమేకమై పనిచేస్తున్నామన్నారు. పై కార్యక్రమంలో నాగుల వరం సొసైటీ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల కార్యదర్శి లేళ్ళపల్లి సుధీర్, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, ముంగమూరు వెంకటేశ్వర్లు, రామ్మోహనరెడ్డి, హర్ష, మోడెం వెంకారెడ్డి, మండలం లోని తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

దాడి చేసిన నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర -నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలంలోని తట్టు గొల్లపాలెం గ్రామానికి చెందిన షేక్ సత్తార్ పై గత రాత్రి నలుగురు వ్యక్తులుదాడి చేసినట్లు తోటపల్లి గూడూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాత కక్షలతో షేక్ సత్తార్ పై అదే గ్రామానికి చెందిన షేక్ సాహుల్, షేక్ సర్దార్, షేక్ దావూద్,షేక్ సుభాని అనే నలుగురు వ్యక్తులు మసీదు వద్ద దాడి చేసినట్లు తెలిపారు. వీరిని కాకుపల్లి సమీపంలో 16వ తేదీ తెల్లవారుజామున అరెస్టు చేసి రిమాండ్కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేంద్రనాథ్ తెలిపారు.

ఎఫ్ ఆర్టీఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నారాయణ

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు గా కడివేటి నారాయణరావును నియమిస్తున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ ప్రకటించారు. జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్, జాతీయ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న సూచనల మేరకు బుధవారం మట్ట ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ ఎం పి డాక్టరు గా వైద్య సేవలు అందిస్తూ జిల్లాలో పేరు ప్రఖ్యాతలు పొందుతున్న నారాయణరావు గత ఏడాది కాలం గా ఎఫ్ ఆర్టీఐ లో సభ్యులుగా స్వచ్ఛందంగా పనిచేసిన అనుభవం ఉందని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయటం విలువలకు కట్టుబడి ఉండటం అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. ఎఫ్ ఆర్టీఐ ఆశయాల మేరకు కృషి చేస్తూ , అభివృద్ధికి పాటుపడాలని నారాయణ ను ఆదేశించారు. జిల్లా కమిటీ, మండల ,నియోజక వర్గం కమిటీలు ఏర్పాటు చేయాలని మట్ట ప్రసాద్ సూచించారు.

కరేడు ఉద్యమం వైపు వైసిపి

కరేడు ఉద్యమం మలుపు తిరగనుందా...? -అయోమయంలో కరేడు ఉద్యమకారులు

వైసిపి రాకతో ఉద్యమం నుంచి వైదొలగిన రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - నెల్లూరు : రాష్ట్రాన్ని మొత్తం కదిలించిన కరేడు ఉద్యమం రోజుకోక మలుపు తిరుగుతుంది. సోమ వారం వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని తన కార్యాలయంలో కరేడు గ్రామ రైతులలో కొందరు మరియు ఉద్యమంలో కీలక నేతగా వ్యక్తి కలిశారు. దాంతో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కరేడు ఉద్యమం నుంచి పక్కకు తప్పుకుంటున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగింది. దాంతో కరేడు రైతులు అసహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఒకపక్క కరేడు గ్రామ రైతులు రాజకీయాలకు మాకు సంబంధం లేదని మా ఉద్యమానికి తోడుగా మేము వస్తామన్న ప్రతి ఒక్కరిని కలుపుకుంటామని చెప్తున్నారు. అయితే కరేడు ఉద్యమం ఉధృతం కావడానికి హైవే దిగ్బంధం చేసి మరి ఉద్యమానికి ప్రాణం పోసిన రామచంద్ర యాదవ్ అలాంటి నిర్ణయం తీసుకోవడంతో కరేడు గ్రామంతో పలు అభిప్రాయ బేధాలు చక్కర్లు కొడుతున్నాయి. భూముల కేటాయింపు విషయంలో వైసీపీ పాత్ర కూడా ఉంది అనేది స్థానికుల వాదన అలాంటి వైసీపీని నేడు కరేడు గ్రామంలోని కొంతమంది రైతులు ఆశ్రయించటం వెనక ఎటువంటి రాజకీయ కోణాలు తలెత్తుతున్నాయని కరేడు ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు జరిగిన ఉద్యమంలో వైసిపి నారు పోస్తే కూటమి ప్రభుత్వం నీరు పోసిందని కరేడు గ్రామ రైతులను కలిసిన ప్రతి ఒక్కరూ చెప్పడం జరిగిందని అలాంటి సందర్భంలో రైతు ఉద్యమానికి మద్దతు పలికిన ఉద్యమకారుల పయనం ఎటు మారుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో పోలేరమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండ లాగుడు పోటీల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

కారుణ్య నియామకంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల కేటాయింపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పనిచేస్తూ మరణించిన యరజాల కొండమ్మ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆమె కుమారుడు యరజాల కొండలరావు కు జూనియర్ అసిస్టెంట్ గా కండిషనల్ అపాయింట్మెంట్ ద్వారా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో బుధవారం కారుణ్య నియామకం పత్రాలను యరజాల కొండలరావు కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ రాజేశ్వరి, సూపరింటెండెంట్ ప్రవీణ్, విభాగం అధికారి రహీం పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- స్వర్ణాంధ్ర 2047 పై సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేదగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కావలి :ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం పై ఆర్డీవో, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువన దాదాపు 9000 కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పీ ఫోర్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావలిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, 2047వ సంవత్సరానికి కావలి ఏ విధంగా ఉండాలనే విధానాలపై డాక్యుమెంట్ తయారు చేసుకోవడం, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించు కోవడం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు పీ4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి పి ఫోర్ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 9000 కుటుంబాలు దారిద్ర దిగువరేఖన ఉన్నందువల్ల, మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువల్ల వాళ్ళందరినీ కూడా ధనవంతులు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబం గా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థిక స్తోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుడి గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే అదే దేవుడు హర్షించే నిజమైన విషయమని, కాబట్టి ప్రజలందరూ కూడా మానవ సేవకు అంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, ఎంపిడిఓ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు,ఎంపీడీవోలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఆర్యవైశ్యులు

విశాలాంధ్ర-కందుకూరు: ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చు కుంటూ, రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలోని శాఖమూరు పార్కులో 6.8 ఎకరాల భూమిని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు చిహ్నం అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్‌కు కేటాయించింది. సోమవారం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ ట్రస్ట్ అధ్యక్షుడు దుండి రాకేష్‌కు భూమి పత్రాలను అందజేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గౌరవిస్తానని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేరడానికి ఈ కేటాయింపు నిదర్శనం.ప్రతిపాదిత స్మారక చిహ్నం "అమరజీవి స్మృతి వనం"లో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం, సుందరమైన తోటలు, విద్యా ప్రదర్శనలు మరియు సందర్శకుల సౌకర్యాలు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతి సాంస్కృతిక మరియు చారిత్రక ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా అభివృద్ధిని వేగవంతం చేయాలని మంత్రి నారాయణ ట్రస్ట్‌ను కోరారు. ఈ కేటాయింపును ఏపీకి గర్వకారణమైన క్షణంగా ట్రస్ట్ అధ్యక్షుడు రాకేష్ అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు సహకారాన్ని గుర్తించినందుకు ప్రభుత్వానికి కందుకూరు నగర ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్మారక చిహ్నం భవిష్యత్ తరాలకు త్యాగం మరియు ఐక్యత విలువలతో స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందుకూరు నగర ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల దండలు వేసి పొట్టి శ్రీరాము లు చేసిన త్యాగం గురించి అందరికీ వివరించారు. 1952లో చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్ష ద్వారా స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిన పొట్టి శ్రీరాములు వారసత్వాన్ని కాపాడే దిశగా ఈ చర్య ఒక ముఖ్యమైన అడుగుగా విస్తృతంగా చూడబడుతోంది అని చెప్పారు.

మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక పట్టణ శ్రీనగర్ కాలనీ లోని అల్ ఖైర్ ఫంక్షన్ హాల్‌లో షేక్ మొహమ్మద్ హమీద్ ను గుంటుపల్లి ఉమర్ అలీ హనీఫ్ ఆర్థిక లావాదేవీల కారణంగా ఈనెల 11న దారుణంగా హత్య చేసిన విషయం విధితమే బుధవారం మృతుడి కుటుంబ సభ్యులు స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆందోళన చేసి ర్యాలీగా పోలీస్ స్టేషన్ కు చేరుకుని ముద్దాయిలను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని నినా దాలు చేశారు అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఆర్థిక లావాదేవుల కారణంగా ఈ హత్య జరిగిందని వారు తెలిపారు ఫంక్షన్ హాల్ కరెంటు తీసివేయడంతో సీసీ కెమెరాలు పని చేయవని గ్రహించిన ముద్దాయిలు ముందస్తు పథకంతో ఒక్కసారిగా దాడి చేసి హమీద్‌ను హతమార్చారని తెలిపారు.స్థానిక పోలీసులకు కుటుంబ సభ్యులు పూర్వపరాలు వివరించారు స్పందించిన పోలీసులు ముద్దాయిలను కఠినంగాశిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కార్మిక మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలం లోని నరుకూరు సెంటర్లో అన్నం పుట్టయ్య బుధవారం 20వ తేదీ జరిగే తొమ్మిదవ భవన కార్మిక మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మారుబోయిన వెంకట శేషయ్య ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. మారు బోయిన రాజా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించిందని విమర్శిం చారు.కూటమి ప్రభుత్వం భవన కార్మికులను ఆదుకుం టామని వాగ్దానం చేసిందని తెలిపారు.వచ్చిన అనంతరం మరిచి కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని దుయ్యపట్టారు. కోవూరులోని సీతా పోలయ్య భవనం నందు జరుగు కార్యక్రమానికి అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాసిన పరుశురామయ్య, ఆరని గోపి,మేస్త్రి నాసిన చెన్నయ్య, మల్లికార్జున,నాసిన పవన్, లక్ష్మయ్య, నాగరాజా,భవన కార్మికులు, పెయింట్ మేస్త్రీలు పాల్గొన్నారు.